www.vishalabharati.com
epaper:vishalabharati.com
గురువారం, హైదరాబాద్
31 ఆగస్టు 2023
విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక






## కారు దిగి.. చేయి పట్టుకొని..

పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కానుకుంట మాజీ సర్పంచ్ పోతురాజు రేణుక 50 మంది బృందంతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

2



## కార్యక్రమాలను వేగవంతం చేయాలి

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.

2



## అల్ కబీర్ యాజమాన్యం మొండి వైఖరిని విడనాడాలి

అక్రమంగా పరిశ్రమను లాక్ ఔట్ చేయడంతో పాటు కార్మికులకు న్యాయబద్ధంగా చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా అల్ కబీర్ పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరికి నిరసన.

2



# నీలం మధు ముదిరాజ్ కు పెరుగుతున్న మద్దతు

## కేసీఆర్ సార్..పటాన్ చెరు సీటుపై పునరాలోచించండి

### అవకాశం ఇవ్వండి..గల్లి గల్లి తిరుగుతం గెలిపించుకుంటాం

### నీలం మధుకు సంఘీభావం తెలుపుతున్న సబ్బండ వర్గాలు

### సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న వివిధ సంఘాలు

### పోటీ చేయాల్సిందేనని 'నీలం' పై వత్తిడి తెస్తున్న అభిమానులు

**పటాన్ చెరు-విశాలభారతి**

నీలం మధు ముదిరాజ్ కు అన్ని వర్గాల నుంచి రోజు రోజుకు మద్దతు పెరుగుతోంది.. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్.. పటాన్ చెరు టికెట్టుపై పునరాలోచించండి..ప్రజా నేత నీలం మధుకు అవకాశం ఇవ్వండి అని అన్నీ వర్గాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల ప్రజలు, యువత, మహిళలు నీలం మధుకు మద్దతుగా నిలుస్తున్నారు.. కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీ వర్గాలకు తగిన స్థానం కల్పించకపోవడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కీలకమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క సీటు కేటాయించకపోవడంతో జరిగిన అన్యాయంపై బీసీ వర్గాలు గొంతెత్తుతున్నారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో అనునిత్యం ప్రజా సేవ చెయ్యడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ కోసం తీవ్రంగా కష్టపడ్డ నీలం మధు ముదిరాజ్ కు టికెట్ విస్మరించడం సరికాదని రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమౌతోంది. సబ్బండ వర్గాల ప్రజల ప్రతినిధిగా నీలం మధు అసెంబ్లీకి వెళ్తే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాలు, సబ్బండ వర్గాల ప్రజలు నిత్యం నీలం మధును కలిసి సంఘీభావం తెలుపుతున్నారు, సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీలో ఉండాలని కార్యకర్తలు, అభిమానులు నీలం మధుపై వత్తిడి తీసుకువస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి తామంతా వచ్చి వెన్నుదన్నుగా నిలబడి, గల్లిగల్లి తిరిగి గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి సబ్బండ వర్గాల నుంచి వస్తున్న మద్దతుకు అనుగుణంగా నీలం మధు ముదిరాజ్ తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు తన సన్నిహితులు, అభిమానుల ద్వారా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను తెలుసుకుంటున్నారు. ఇదిలా ఉండగా నీలం మధు ఏం నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తి నెలకొంది.. తెలియాలంటే వేచి చూడాల్సిందే.



# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేశాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మొదటి విడత 'డబుల్' ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి
- ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో 500 మంది లబ్ధిదారుల ఎంపిక
- హాజరైన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ కుమార్
- ఎంపికైన లబ్ధిదారులకు స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్, కలెక్టర్ శరత్

2

# నిర్ణీత గడువులోగా సిఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి

- సంగారెడ్డి అదనపు కలెక్టర్ మాధురి



**సంగారెడ్డివిశాలభారతి :**రైస్ మిల్లర్లు నిర్దేశించిన గడువు లోపు ఎఫ్ సిఐకు బియ్యం అందజేసి టార్గెట్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మాధురి మిల్లర్లను ఆదేశించారు. 202223 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కస్టం మిల్లింగ్ రైస్(సి.యం.ఆర్.) డెలివరీ సెప్టెంబర్ 20లోగా పూర్తి చేయాలన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ మాధురి తన చాంబర్లో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ రైస్

..మిగతా |2| లో

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
గురువారం, 31 ఆగస్టు 2023 హైదరాబాద్

## నిర్ణీత గడువులోగా
# సిఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

డెలివరీ పురోగతిపై సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన సీఎంఆర్, ఇంకా మిగిలిన వివరాలను ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైస్ మిల్లర్లు కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పౌరసరఫరాల సంస్థకు, ఎఫ్ సిఐకి అందజేయాలని ఆదేశించారు. సిఎంఆర్ ఖరీఫ్ 2022 23 సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు 62 శాతం పూర్తి చేశారని, ఇంకా 38 శాతం సిఎంఆర్ డెలివరీ చేయ వలసి వుందని, 20 రోజులలోగా పూర్తి చేయాలని మిల్లర్లకు సూచించారు. జిల్లా నుండి మిల్లర్లు ప్రతి రోజు బియ్యం చెల్లింపుకు సంబంధించి 55 ఏసికెలు పెట్టాలన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్లు గోనె సంచీలను లెక్క మేరకు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, పౌరసరఫరాల సంస్థ డిఎం సుగుణ బాయి, డిప్యూటీ తహసిల్దారులు, రైస్ మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేశాం

**- పటాన్ చెరు-విశాలభారతి**

నిరుపేదలకు ఆధునిక వసతులతో అత్యంత ఖరీదైన ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి, వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో మొదటి విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానంతో..అర్హులైన 4137 మంది లబ్ధిదారుల లిస్టుని రాండమైజేషన్ పద్ధతిలో 500 మంది లబ్ధిదారులను మొదటి విడతగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... కడు పేదరికం అనుభవిస్తూ.. చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు ఆత్మగౌరవంతో జీవించాలన్న సమున్నత లక్ష్యంతో అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించడం జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్ పూర్ పరిధిలో నిర్మించిన 30 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో.. పటాన్ చెరుకు నాలుగు వేల ఇళ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని భారతి నగర్, పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో 9900 మంది దరఖాస్తు చేసుకోగా, 4132 మందిని అర్హులుగా గుర్తించి జాబితా తయారు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడతగా 500 మందిని పూర్తి పారదర్శకతతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు విడతలవారీగా లాటరీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. పైరవీకారులకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. విడతలవారీగా మిగిలిన లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

**నేను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతున్నా..**
**శ్రీలక్ష్మి..అమ్మా నీకు డబుల్ బెడ్రూం వచ్చింది**

మొదటి విడతలో ఎంపికైన పటాన్ చెరు పట్టణం జేపీ కాలనీకి చెందిన శ్రీలక్ష్మికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తమ జీవితంలో సొంతింటి కల సాకారం అవుతుందని అనుకోలేదని తీవ్ర బాగోద్వేగానికి లోనయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తహసిల్దార్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి..చేయి పట్టుకొని..

- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు
- కాంగ్రెస్ కండువా కప్పుకున్న కానుకుంట మాజీ సర్పంచ్ రేణుక
- పార్టీలోకి ఆహ్వానించిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరువిశాలభారతి:**పటాన్ చెరు కారు దిగి పలువురు చేయి అందుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కానుకుంట మాజీ సర్పంచ్ పోతురాజు రేణుక 50 మంది బృందంతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో వారు హస్తం తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రాక్షస కెసిఆర్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ నీలమ్మ, గ్రామ అధ్యక్షుడు అంజద్, సుధాకర్, యాదయ్య, కె. రమేష్, ఎల్. రాజు, ప్రేమ్ కుమార్, టి.రాజు, ఆశీర్వాదం, గ్రామస్థులు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# అల్ కబీర్ యాజమాన్యం మొండి వైఖరిని విడనాడాలి
## న్యాయం చేయాలంటూ కార్మికుల నిరసన

**పటాన్ చెరు- విశాలభారతి**



అక్రమంగా పరిశ్రమను లాక్ ఔట్ చేయడంతో పాటు కార్మికులకు న్యాయబద్ధంగా చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా అల్ కబీర్ పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా కార్మికులు పరిశ్రమ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అల్ కబీర్ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ..25 సంవత్సరాలుగా పరిశ్రమల పని చేస్తున్న కార్మికులకు సమాచారం ఇవ్వకుండా పరిశ్రమను లాక్ ఔట్ చేయడంతో పాటు కార్మికులకు చెల్లించాల్సిన పరిహారం చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపిన ఫలితం లేదన్నారు. యాజమాన్యం దిగిరాకపోతే పెద్ద ఎత్తున నిరసన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## గీతంలో ఘనంగా ఓనం

కేరళలో అత్యంత గౌరవప్రదంగా జరుపుకునే పంటల పండుగ ఓనంను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, రుద్రారంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సింఫనీ ఆఫ్ హార్మోనీ (భిన్న సమూహాల సామరస్యం) ఇతివృత్తంగా ఈ ఏడాది ఓనంను నిర్వహిస్తున్న విషయం విధితమే. సంప్రదాయ దుస్తులు ధరించి, ధవళ వర్ణంలో మెరిసిపోతున్న గీతం విద్యార్థులు, మనదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఓనం ఉత్సవాలను జరుపుకున్నారు. శివాజీ ఆడిటోరియం ముందున్న హాలులో పరిచిన తివాచీలని సంప్రదాయ దుస్తుల్లో కలియ తిరుగుతూ, వివిధ రకాల వంటకాలను సిద్ధం చేసి ఓనం పండుగ రుచులను ఆస్వాదించారు. చివరగా, శివాజీ ఆడిటోరియంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు శోభాయమానంగా నిర్వహించారు.

- పటాన్‌చెరు-విశాలభారతి

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేయాలి

- మైనార్టీలకు 'లక్ష' సాయం చెక్కుల పంపిణీ పూర్తి చేయాలి
- హరితహారం మొక్కలు వంద శాతం జియో ట్యాగింగ్ కావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్

**సంగారెడ్డి-విశాలభారతి**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హరితహారం, సంపద వనాలు, స్పౌస్ ఆసరా పింఛన్ల పురోగతి, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి దరఖాస్తుల అప్లోడ్, బీసీ కుల వృత్తులు, మైనార్టీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, దళిత బంధు, హౌజ్ సైట్స్ పంపిణీ, తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలన్నింటికీ వంద శాతం జియో ట్యాగింగ్ చేయాలన్నారు. లక్ష్యం మేరకు సంపద వనాలు పూర్తయ్యేల చర్యలు చేపట్టాలన్నారు. ఆసరా స్పౌస్ పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. రెండవ విడతలో బిసి కుల వృత్తుల వారికి, మైనార్టీ లబ్ధిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్ లేకుండా పంపిణీ చేయాలన్నారు. గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని,ప్రతివారం 150యూనిట్లు ఇవ్వాలని సూచించారు. దళిత బంధు రెండవ విడత వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారికి సూచించారు. గృహలక్ష్మి అర్హుల జాబితాను రేపటిలోగా అప్లోడ్ చేయాలని కోరారు. హౌస్ సైట్స్ పట్టాల పంపిణీ పూర్తి చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ సురేష్ మోహన్, బిసి సంక్షేమ అధికారి జగదీష్, మైనార్టీ సంక్షేమ అధికారి దేవుజా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, డిఆర్డిఏ పిడి శ్రీనివాస రావు, పశుసంవర్ధక శాఖ జెడి వసంతకుమారి, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, హౌసింగ్ నోడల్ అధికారి తుమ్మ ప్రసాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, పాల్గొన్నారు.


ఎస్టీయు అధ్యక్షులు ప్రకాష్


శ్రీ టీ విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి

# ఎస్ టీయు మండల అధ్యక్షుడిగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**పటాన్ చెరు-విశాలభారతి**

స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) రామచంద్రపురం మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామచంద్రాపురం మండల ఎస్టీయు సర్వసభ్య సమావేశం మండల వనరుల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. 2023 24, 202425 రెండు సంవత్సరాల కాలానికి ఈ నూతన కార్యవర్గం కొనసాగు తది. మండల అధ్యక్షులుగా శ్రీ జి.ప్రకాష్ (ఎంపీపీఎస్ ఈదుల నాగులపల్లి) ఏకగ్రీవంగా ఎన్నుకోగా మండల ప్రధాన కార్యదర్శి టి.విజయ్ కుమార్ (జడ్పీహెచ్ఎస్, బీహెచ్ఈఎల్) ఎన్నికయ్యారు. మండల మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి మమత, కార్యదర్శిగా ఉషాశ్రీ, పుష్పలత, కార్యదర్శులుగా సరియ నాయక్, రామారావు, అసోసియేట్ అధ్యక్షులుగా రామకృష్ణ చారి, (జడ్.పి.హెచ్.ఎస్ వెలిమెల) అర్థిక కార్యదర్శిగా పండరి (ఎంపీపీఎస్ సందుగూడెం) జిల్లా కౌన్సిలర్ గా అల్లం ప్రతాపరెడ్డి (ఎంపీపీఎస్ ఎంఐజి) రాజిరెడ్డి ఎంపీపీఎస్(ఎస్.ఎన్ కాలనీ) ఎన్నికయ్యారు. మొత్తం 15 మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది. ఎన్నికల పరిశీలకులుగా అల్లం ప్రతాపరెడ్డి, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సుందరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ...విలువలే పునాదిగా, ఉద్యమమే ఊపిరిగా, విలువైన వారసత్వంతో 75 వసంతాలు పూర్తి చేసుకున్న గొప్ప చరిత్ర గల సంఘం ఎస్టీయు అని చెప్పారు.



# ఓటర్ల జాబితాను పరిశీలించిన అధికారులు

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బుధవారం తహసీల్దార్ రవికుమార్ పోలింగ్ బూతులను, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఒక్క అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఓటర్ల నమోదులో ఎటువంటి తప్పులు జరగకుండా సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీధర్, బిఎల్ ఓలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంచార జాతుల ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపన

- సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెస్ నరహరి.

**హైదరాబాద్,విశాల భారతి:** ఎంబీసీ 36 కులాల ఆత్మగౌరవ భవనాల కోసం ఉప్పల్ బాగాయత్ లో 10 ఎకరాల స్థలంలో నిర్మాణం కోసం10 కోట్ల వెచ్చించి నిర్మిస్తున్న భవనాలకు బుధవారం బీసీ కమిషన్ చైర్మన్ వకుల భరణం కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో సంచార జాతులకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. అట్టడుగున ఉన్న పేద కులస్తులను కూడా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మహాలింగం, సిద్దేశ్వర్, రవికుమార్, శ్రీనివాసులు, శ్రీహరి, సత్యనారాయణ పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డితో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రభుత్వ అదేశాల అనుసారం నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

- హైదర్ నగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అడుగులు
- ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి నిధుల కేటాయింపు



**శేరిలింగంపల్లి, విశాల భారతి:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల ఆధారాభిమానాలు చురగొంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పడతారని బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు సిందం శ్రీకాంత్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ ఓల్డ్ విలేజ్ లో గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ నెరవేర్చాలని కోరుతూ బుధవారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. హైదర్ నగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో చేరుకున్న విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ.. ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తామని అందులో భాగంగా హైదర్ నగర్ బస్ స్టాప్ వద్ద నిర్మించ తలపెట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.95కోట్లు, శిథిలావస్థలో చేరుకున్న ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ.1.5 కోట్లు కేటాయించిన విషయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి. నర్సింగరావు, రాము, పి.విష్ణు, సాద.రమేష్, ఎండి షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను పరిశీలించిన అధికారులు

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బుధవారం నాడు బొల్లారం మున్సిపల్ పరిధిలోని తహసీల్దార్ రవికుమార్ పోలింగ్ బూతులను ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఒక్కరూ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఓటర్ల నమోదులో ఎటువంటి తప్పులు జరగకుండా సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీధర్, బిఎల్ ఓలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

